Telugu Bhakti Pages

www.telugubhakti.com

రాగము - వరాళి - ఆటతాళము

అంతా రామమయం-బీ జగ
మంతా రామమయం

అంతరంగమున-నాత్మారాముఁడ
నంతరూపముల-వింతలు సలుపఁగ
సోమసూర్యులును-సురలు తారలును
ఆ మహాంబుధులు-నవనీజంబులు ॥ ॥అంతా॥

అండాండంబులు - పిండాండంబులు
బ్రహ్మాండంబులు-బ్రహ్మలు మొదలుగ
నదులువనంబులు-నానామృగములు
విదితకర్మములు-వేదశాస్త్రములు॥ ॥అంతా॥

అష్టదిక్కులును-నాదిశేషుఁడును
అష్టవసువులను-నరిషడ్వర్గము
ధీరుఁడు భద్రాచలరామదాసుని
కోరిక లోసఁగెడి-తారకనామము॥ ॥అంతా॥

Printer friendly pages from Telugu Bhakti Pages http://www.telugubhakti.com
For free downloads join http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/